మరియు, వివిధ నివేదికల ద్వారా కాపు ఉపకులాలు అనగా తెలగ, కాపు, ఒంటరి, బలిజ కులాల సాపేక్ష ఆర్థిక వెనుకబాటుతనమును శాసనమండలి సమక్షములో నిరూపించబడినందుననూ, మరియు తమ వెనుకబాటుతనమును అధిగమించడానికి గాను కాపు ఉపకులములకు వీలు కల్పించుట అవసరమైన కారణముచేత మరియు సామాజిక మరియు సంస్థాపరమైన స్వభావమునకు చెందిన పరిణామ అవరోధముల కారణముగా వారు ఇతర రిజర్వుచేయబడని తరగతులకు సరిపోల్చినపుడు ఆర్థికపరముగా వెనుకబాటుకు లోనవుతున్నందుననూ;

మరియు, ప్రస్తుతమున్నట్టి రాజ్యాంగపరమైన రిజర్వేషను పథకము వర్తించని కాపు, తెలగ, బలిజ మరియు ఒంటరి కులాలకు చెందిన ఆర్థికపరంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యుఎస్) పౌరులకు 5% రిజర్వేషను మరియు మైనారిటి విద్యా సంస్థలు కానట్టి విద్యా సంస్థలకు, అవి సహాయం పొందినవైనా లేక సహాయం పొందనివైనా అట్టి సంస్థలకు ప్రవేశములోను మరియు రాష్ట్ర ప్రభుత్వము క్రింద సివిలు పోస్టులు మరియు సర్వీసులలోని నియామకమములలోను అనుసూచిత కులాలు, అనుసూచిత జనజాతులు మరియు సామాజికముగా, విద్యాపరముగా వెనుకబడిన తరగతులకు చెందిన పౌరుల కొరకు ప్రస్తుతమున్న రాజ్యాంగపరమైన రిజర్వేషను పథకము క్రిందకు రానట్టి ఇతర ఆర్థికపరముగా బలహీనవర్గాల (ఈడబ్ల్యుఎస్‌లు) పౌరులకు మరొక 5% రిజర్వేషనును కల్పించవలసిన గట్టి అవసరమున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఒక అభిప్రాయమునకు వచ్చినందుననూ;

సంవిధాన (నూట మూడవ సవరణ) చట్టము, 2019 ద్వారా రూపొందించబడిన సమానత్వ భావన మరియు లక్ష్యమును సాధించేందుకు, గుర్తించబడిన సాపేక్ష ఆర్థిక వెనుకబాటుతనమును అధిగమించేందుకు కాపులకు 5% రిజర్వేషను అమలు చేయడం ద్వారా, రిజర్వు చేయబడని తరగతుల వారితో సమానంగా లబ్ధి పొందేందుకు గాను ఈ బిల్లు ద్వారా ప్రభుత్వము వీలు కల్పించదలచుచున్నది.

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా బలహీన వర్గముల పౌరుల (రాష్ట్రము క్రింది విద్యా సంస్థలలోని సీట్లు మరియు పబ్లిక్ సర్వీసులలో నియామకములు లేదా పదవులలో కాపులకు రిజర్వేషను) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికిని విస్తరించవలెను.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

(ఎ) "ఆర్థికముగా బలహీన వర్గములు" అనగా, ఈ చట్టము యొక్క ప్రయోజనము నిమిత్తము, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిక గెజెటులో రూఢి ప్రకటన చేయబడినట్టి ఏదేని ఇతర రిజర్వేషను కేటగిరీలో చేర్చబడని వ్యక్తులతో కూడిన తరగతులు అని అర్థము;

(బి) "విద్యా సంస్థలు" అనగా,-

(i) రాష్ట్రముచే నిర్వహించబడు లేదా రాష్ట్ర నిధుల నుండి సహాయమును స్వీకరించు లేదా విశ్వవిద్యాలయ కళాశాలతో సహా శాసనము ద్వారా స్థాపించబడిన ఏదేని విశ్వవిద్యాలయమునకు అనుబంధం చేయబడిన ఏదేని కళాశాల లేదా ఇతర విద్యా సంస్థ మరియు అల్ప సంఖ్యాక విద్యాసంస్థలు కానట్టి అంతర్గత కళాశాల; లేదా

(ii) అల్ప సంఖ్యాక విద్యా సంస్థలు కాకుండా ప్రభుత్వముచే ఇందు నిమిత్తం ఏర్పాటు చేయబడిన లేదా ఆమోదించబడిన ఏదేని విశ్వవిద్యాలయము లేదా ప్రాధికార సంస్థచే గ్రాంటు చేయబడిన లేదా ప్రదానం చేయబడిన ఏదేని ధ్రువపత్రం, డిగ్రీ, డిప్లమా లేదా ఇతర విద్యా విషయక విశిష్టతల కొరకు తన విద్యార్థులను తయారుచేయు, శిక్షణనిచ్చు లేదా మార్గదర్శకం చేయు ఉద్దేశముతో ప్రభుత్వముచే గుర్తించబడిన లేదా ఆమోదించబడిన ఏదేని సంస్థ లేదా శిక్షణ కేంద్రము;

(సి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(డి) "కాపు" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యొక్క తెలగ, కాపు, ఒంటరి, బలిజ కులములకు చెందిన ప్రజలు అని అర్థము;

(ఇ) "అధిసూచన" అనగా ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచించబడిన" అను పదమును తదనుసారంగా అన్వయించుకొనవలెను;

(ఎఫ్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(జి) "పబ్లికు సర్వీసు" అనగా ఆంధ్రప్రదేశ్ (పబ్లికు సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు) చట్టము, 1994లో నిర్వచించబడిన పబ్లికు సర్వీసు అని అర్థము.

కాపులకు విద్యా సంస్థలలోని సీట్ల రిజర్వేషను.

3. (1) రాష్ట్రములోని అట్టి విద్యా సంస్థల లోనికి ప్రవేశము కొరకు అనుమతించబడిన వార్షిక విద్యార్థుల సంఖ్య, విహితపరచబడునట్టి విధముగా కాపులలో ఆర్థికముగా బలహీనులైన వర్గము వారికి ఐదు (5) శాతము సీట్లు రిజర్వు చేయవలెను.

(2) రాష్ట్రములోని అట్టి విద్యా సంస్థలు మరియు కోర్సులలోనికి ప్రవేశము కొరకు అనుమతించబడిన వార్షిక విద్యార్థుల సంఖ్యలో విహితపరచబడునట్టి విధముగా కాపులలో ఆర్థికముగా బలహీన వర్గము వారికి ఇవ్వబడిన ఐదు శాతములో, అందలి మహిళలకు మూడింట ఒక వంతు సీట్లను కేటాయించవలసి ఉంటుంది. మహిళల కొరకైన మూడింట ఒక వంతు రిజర్వేషను క్షితిజ సమాంతరముగా ఉండవలెను.

కాపులకు రాష్ట్రము క్రింది నియామకములు లేదా పదవులలో రిజర్వేషనులు.

4. (1) కాపులలో ఆర్థికముగా బలహీన వర్గము వారికి రాష్ట్రము క్రింది సర్వీసులలోని నియామకములకు మరియు పదవులకు ఐదు (5) శాతము రిజర్వేషను ఉండవలెను.

16 "(6) ప్రస్తుతమున్న రిజర్వేషనుకు అదనంగాను మరియు ఒక్కొక్క కేటగిరీలోని పోస్టులలో గరిష్టంగా పది శాతానికి లోబడి ఖండము (4)లో పేర్కొన్నట్టి తరగతులు కాని ఏవేని ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన పౌరులకు అనుకూలంగా నియామకాలు లేదా పోస్టుల రిజర్వేషను కొరకు ఏదేని నిబంధనను చేయుట నుండి రాష్ట్ర ప్రభుత్వమును ఈ అనుచ్ఛేదములోనిది ఏది నివారించదు.".

భారత రాజ్యాంగములో పై నిబంధనలను చొప్పించిన కారణంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని సివిలు పోస్టులు మరియు సర్వీసులలోను మరియు విద్యా సంస్థలలోని ప్రవేశములలోను ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన పౌరులకు 10% రిజర్వేషను కొరకు నిబంధనలు చేయడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారమును కలిగి ఉంది.

కాపు ఉపకులాలు అంటే తెలగ, కాపు, ఒంటరి మరియు బలిజకు చెందిన ఆర్థికపరంగా బలహీన వర్గాలు అనుభవిస్తున్న సాపేక్ష ఆర్థిక వెనుకబాటుతనాన్ని జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఆర్థిక వెనుకబాటుతనం కాపు ఉపకులాల సామాజిక మరియు విద్యాభ్యుదయాన్ని అడ్డగించుతున్నదనీ మరియు కాపు ఉపకులాల అభ్యున్నతికి సంస్థాపరమైన మరియు సామాజిక అడ్డుగోడలను సృష్టిస్తున్నదనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రహించింది. ఇతర సంస్థలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమీషను సలహాతో పాటు నివేదికల కనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కాపు ఉపకులాలు అంటే తెలగ, కాపు, ఒంటరి మరియు బలిజ కులాల వ్యవస్థాపిత సాపేక్ష ఆర్థిక వెనుకబాటుతనాన్ని గుర్తించింది. దాని కారణంగా రిజర్వు చేయని కేటగిరీలతో వారు పోటీ పడలేక పోతున్నారు. రాజ్యాంగపు నూట మూడవ సవరణ చట్టం, 2019చే గుర్తించబడిన ఉద్దేశము మరియు సమానత్వ భావము కారణంగా, కాపు, తెలగ, బలిజ మరియు ఒంటరి కులాలకు చెందిన ఆర్థికపరంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యుఎస్‌లు) పౌరులకు 5% రిజర్వేషనును మరియు మైనారిటీ విద్యా సంస్థలు కాకుండా ప్రైవేటు విద్యా సంస్థలతో సహా అవి సహాయం పొందినవైనా లేక సహాయం పొందనివైనా, అట్టి విద్యా సంస్థలకు ప్రవేశములలోను మరియు రాష్ట్ర ప్రభుత్వము క్రింద సివిలు పదవులు మరియు సర్వీసులలోని నియామకములలోను షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతి పౌరుల కొరకు ప్రస్తుతమున్న రిజర్వేషను పథకం క్రిందికి రాని ఇతర ఆర్థికపరంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యుఎస్‌లు)కు చెందిన పౌరులకు 5% రిజర్వేషనును అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అధికారమును కలిగి ఉండి ఆ ప్రకారంగా నిర్ణయించింది. ఈ 10% రిజర్వేషను, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు చెందిన పౌరులకు వరుసగా రిజర్వు చేయబడిన 15%, 6% మరియు 29% ప్రస్తుతమున్న రిజర్వేషనుకు అదనంగా ఉంటుంది.

పై నిర్ణయాన్ని అమలు చేయడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

**కింజరపు అచ్చెన్నాయుడు,**
వెనుకబడిన తరగతుల సంక్షేమము,
రవాణా, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి.

